


# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

బుధవారం, ఆగస్టు 30 2023 పేజీలు


## గ్రామాల్లో పండుగ వాతావరణం

**-ఇన్పుట్ సబ్సిడీ చెక్కుల పంపిణీతో రైతుల కళ్లల్లో ఆనందం**

**-రైతులతో రాజకీయం చేయొద్దన్న ఎమ్మెల్యే పెద్ది**



**చెన్నారావుపేట, ఆగస్ట్ 29, మనం న్యూస్ :** 2023 మార్చి, ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వడగండ్ల వర్షానికి చెన్నారావుపేట మండలంలో దెబ్బతిన్న పంటలకు రూ 6 కోట్ల ఇన్పుట్ సబ్సిడీ విడుదల చేశారు. మంగళవారం అమీనాబాద్ క్లస్టర్ గ్రామాల్లో 2066 ఎకరాలో నష్టపోయిన 2248 మంది రైతులకు రూ 2 కోట్ల 7 లక్షల విలువైన చెక్కులను పెద్ది పంపిణీ చేశారు. నష్టపోయిన ఏ పంట అయినా ఎకరాకు రూ 10 వేల నష్టపరిహారం చెల్లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి ఇన్పుట్ సబ్సిడీ ద్వారా నష్టపోయిన రైతులకు చెక్కుల ద్వారా ఆర్థిక సాయం అందించి ఘనత ఒక్క కేసీఆర్ కే దక్కిందని ఈ సంవత్సరం-2023 జనవరి నెలలో నర్సంపేట నియోజకవర్గంలో ఆకస్మికంగా కురిసిన వడగండ్ల వానకు నర్సంపేట రైతులకు తీవ్ర నష్టం వాటిల్లడం జరిగింది జరిగిన పంట నష్టానికి సంబంధించి సీఎం కేసీఆర్ కి విన్నవించగా వారే స్వయంగా నూట ఒక్క డిగ్రీల జ్వరంతో ఉన్నప్పటికీ అధికార యంత్రాంగంతో నర్సంపేట నియోజకవర్గంలో పర్యటించి పంటను కోల్పోయిన రైతుల కన్నీళ్లను తుడిచి ఓదార్చాడని, పంట ఏదైనా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 10 వేల రూపాయలు చొప్పున ఇస్తానని ఆనాడు మాట ఇచ్చాడు.. వడగండ్ల వల్ల నష్టపోయిన రైతులు ఎంతమంది ఉన్నా, అంతమందికి చెక్కు రూపంలో డబ్బులను ఇప్పించాలని అనుకున్నది నేడు నెరవేరిందన్నారు. 2013 లో వడగళ్ల వాన పడ్డప్పుడు అప్పటి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేర్చలేకపోయారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో 42,000 పైచిలుకు ఎకరాల పంట నష్టం కాగా 42 కోట్ల రూపాయల నిధులు వచ్చాయన్నారు..ఇన్పుట్ సబ్సిడీ చెక్కుల వివరాలు వివరించారు చెన్నరావుపేట మండలం అమీనాబాద్ క్లస్టర్ గ్రామాలు : (అమీనాబాద్, పనికర, టేకులకుంట -మిగతా 2లో

## ధరణి వద్దంటున్న కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలి

**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**



**వరంగల్, ఆగస్టు 29, మనం ప్రతినిధి :** ధరణిని వద్దంటున్న కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గీసుగొండ మండలంలోని గీసుగొండ, రాంపూర్, కొనాయిమాకుల గ్రామాలలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 1477 రైతులకు గాను రూ 1 కోటి 95 లక్షల 30 వేల 750 విలువైన నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ధరణిని వద్దంటున్న కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల్లో సరైన వాళ్లను గెలిపించుకుంటే మన తలరాతను మనమే మార్చుకోవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ ఇప్పుడిప్పుడే అన్ని రంగాల్లో కేసీఆర్ పాలనలో బాగుపడుతుందని అన్నారు. సబ్బండ వర్గాలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే అది కేసీఆర్తోనే సాధ్యమని అన్నారు రైతు బాంధవుడు కేసీఆర్ కావాలా ? వ్యవసాయం తెలియని కాంగ్రెస్, బీజేపీ కావాలో ఆలోచన చేయాలని ప్రజలకు సూచించారు ఢిల్లీ పార్టీ కావాలా ? ఇంటి పార్టీ కావాలో ఆలోచన చేయాలని కోరారు. కేసీఆర్ ఏనాడూ మాట తప్పలేదు అనునిత్యం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. దురదృష్టవశాత్తూ రైతులు చనిపోతే దేశంలో ఎక్కడ కూడా పట్టించుకునే వారు లేరు కానీ తెలంగాణ ప్రభుత్వం రైతు బీమా ఇచ్చి ఆదుకుంటుందని తెలిపారు. ఉద్యమ సమయంలో ఒక గిరిజన సోదరుడు పడ్డ కష్టాన్ని గుర్తించిన రూపొందించిన పథకమే కల్యాణ లక్ష్మీ అని వివరించారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చే పథకం దేశంలోనే చరిత్ర సృష్టిందని అన్నారు. కులమతాలతో రాజకీయం చేసేవారిని నిలదీయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఎకరాకు పదివేలు అందిస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు కేసీఆర్ ఒక్క గీసుగొండ మండలంలోనే 10975



మంది రైతులకు గాను రూ 11కోట్ల 12 లక్షల 10 వేల 5 వందలు మంజూరు కావడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడ ఏ ప్రభుత్వం పంట నష్టపరిహారం అందివ్వలేదు ఒక్క కేసీఆర్ తప్ప ధరణిని బంగాళాఖాతంలో పడేద్దామని, వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలని, మోటార్లకు మీటర్లు పెట్టాలని కాంగ్రెసోళ్లు, బిజెపోల్లు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ధరణి వద్దంటున్న -మిగతా 2లో

## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచుతా

**-ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**వరంగల్, ఆగస్టు 29, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో వరంగల్ తూర్పు నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందు ఉంచుతున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు నియోజకవర్గంలోని 22వ డివిజన్లో 2 కోట్ల 98 లక్షల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులకు 22 వ డివిజన్ ఇంచార్జ్ విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపునేని



నరేందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధిస్తున్నదని పురపాలన శాఖ మంత్రి కేటీఆర్ మార్గ నిర్దేశంలో ఈ నియోజకవర్గ రూపురేఖలు మారుస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో నాలుగు వేల కోట్లతో



అభివృద్ధి పనులు జరుగుతున్నాయని 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జిల్లా కేంద్రం కలెక్టరేట్, నూతన బస్ స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, వాడవాడనా సిసి రోడ్లు ఏర్పాటు చేసుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు.గతంలో ఎన్నడూ లేని విదంగా ప్రధాన రహదారులన్నీ గొప్పగా మార్చుమని గతపాలకుల హయాంలో అభివృద్ధికి నోచుకోని ఓరుగల్లు తూర్పు తాను ఎమ్మెల్యే అయ్యాక నేడు ఏ విదంగా ఉందో ప్రజల కళ్ళముందు కనపడుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి తనకు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. 22 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మావురపు గీత విజయ భాస్కర్ రెడ్డి డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ, బిఆర్ఎస్ నాయకులు ఆడేపు రవీందర్, రమేష్ గౌడ్, చిట్టిమల్ల రమేష్ బాబు, పెంచల గోపన్న, తోట తిరుపతయ్య, వీరన్న పాల్గొన్నారు.

# ధరణి వద్దంటున్న కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలి



**మొదటి పేజీ తరువాయి....** కాంగ్రెసోళ్లను తరిమికొట్టాలని అన్నారు. ఎన్నికల్లో సరైన వాళ్లను గెలిపించుకుంటే మన తలరాత మనం మార్చుకోవచ్చని తెలిపారు వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశానికే ఆదర్శంగా మన సంక్షేమ పథకాలు నిలిచాయన్నారు. దేశానికే ఆదర్శంగా మన తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై, కేసీఆర్ పై తెలంగాణ ప్రజల్లో అపారమైన నమ్మకముందని అన్నారు. పార్టీలకు అతీతంగా పరిపాలన, అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఆదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తున్నాయని వారికి ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్, చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాల్లో పండుగ వాతావరణం

**మొదటి పేజీ తరువాయి....**తండా, దీక్షకుంట, అమీన్‌పేట ఖాదర్ పేట, సూర్యాపేట తండా, గొల్లభామ తండ, గొల్లపల్లి, పత్తి నాయక్ తండా, శంకరం తండా, బాపు నగర్, కందిగడ్డ తండా)మొత్తం పంటనష్టం (ఎకరాల్లో) : 2066మొత్తం రైతులు : 2248చెక్కుల మొత్తం: 2,06,69,500/- నియోజకవర్గంలో రాజకీయలకతీతంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకి నష్టపరిహారం అందిస్తామన్నారు. ప్రత్యేక చొరవతో ఇన్పుట్ సబ్సిడీ ద్వారా చెక్కులను అందచేసిన సీఎం కేసీఆర్ కి , స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి ఈ సందర్భంగా రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి, మండల పార్టీ కన్వీనర్, వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్, క్లస్టర్ల భాద్యులు, పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ పబ్లిక్ స్కూల్ నిర్వాహకుల కృషి అభినందనీయం





**-సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ గోపు సునీత రెడ్డి**

**ఎన్జీవోస్ కాలనీ, మనం న్యూస్ :** చిన్ననాటి నుంచే విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో తమ నైపుణ్యతను పెంపొందించుకొని, రాష్ట్రానికి దేశానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, కబడ్డి అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్, ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కందుల సృజన్ కాంత్‌లు పిలుపునిచ్చారు. విద్యార్థులకు నైపుణ్యతను పెంచుతున్న సెయింట్ పీటర్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులను వారు అభినందించారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని మంగళ వారం హనుమకొండలోని స్కూల్ ఆవరణలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మొహ్మద్ అజీజ్ ఖాన్, చదువుతో పాటుగా విద్యార్థులు క్రీడారంగంలో తమ ప్రతిభ నైపుణ్యతను పెంపొందించుకోవాలని వారు పిలుపునిచ్చారు. క్రీడారంగంలో విద్యార్థుల నైపుణ్యతకు పదును పెడుతూ ప్రోత్సహిస్తున్న పాఠశాల నిర్వాహకులను వారు అభినందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ గోపు మత్యాస్ రెడ్డి, మాట్లాడుతూ పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని. విద్యతో పాటు క్రీడారంగంలో వారి నైపుణ్యత పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ గోపు సునీత రెడ్డి మాట్లాడుతూ, పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని పెంచితే వారిలో క్రమశిక్షణ కృషి పట్టుదల మెండుగా అలవడతాయన్నారు. పిల్లలు పెద్దలు తమ ఆరోగ్య పరిరక్షణ కోసం క్రీడల్లో పాల్గొనాలని, ఆమె పిలుపు నిచ్చారు. అనంతరం జాతీయ క్రీడ దినోత్సవం పురస్కరించుకొని నలుగురు పీఈటీలకు పాఠశాల యాజమాన్యం ఘనం గా సన్మానించింది.

# దివ్యాంగులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం





**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**

**గీసుగొండ, ఆగస్టు 29, మనం న్యూస్ :** దివ్యాంగులాకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం గీసుగొండ మండలంలోని ఎస్ఎస్ గార్డెన్స్ లో గీసుగొండ, సంగెం మండలాలకు చెందిన దివ్యాంగులతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం దివ్యాంగులకు ఫించన్ రూ 4016/- చేస్తు ఇచ్చిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని అన్నారు. వైకల్యం అనేది శరీరానికే గానీ లక్ష్యానికి, మనసుకు కాదని అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. తెలంగాణ ఎక్కడ ఉన్నది అనే స్థితి నుంచి ప్రపంచమంతా తెలంగాణ వైపే చూసే స్థితికి చేరిందన్నారు. తిండిలేక ఇబ్బందిపడ్డ తెలంగాణ దేశానికే అన్నం పెట్టే స్థాయికి చేరింది 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో జరగని అభివృద్ధి తొమ్మిదేండ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిందని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్టం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అడ్డుపడుతున్నారు. బిజెపి నాయకులు గ్రామాలలో కనిపిస్తే తెలంగాణకు ఏమి చేసారో చెప్పాలని నిలదీయాలని ప్రజలకు సూచించారు. దశాబ్దాలకాలం పాలించిన కాంగ్రెసోళ్ల సోయితప్పిన మాటలు మాట్లాడుతున్నారు



నియోజకవర్గంలో ఏర్పాటు అవుతున్న కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో దివ్యాంగులకి కూడా ఉద్యగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ, ఏంపిపి లు, జెడ్పీటీసీ లు, సర్పంచులు, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, ఎంపీడీఓ లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకుడు



**పరకాల, ఆగస్టు 29, మనం న్యూస్ :** పరకాల మండలం వెంకటాపుర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలినేని స్వామి రావు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీపై నమ్మకంతో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మునిగాల సురేందర్ రావు, విజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ రవీందర్ గౌడ్



**స్టేషన్ఘన్పూర్, ఆగస్టు 29, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ మరియు ఇప్పగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమంని జిల్లా మాత శిశుఆరోగ్య సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్ గౌడ్ సందర్శించి పలు సలహాలు సూచనలు చేశారు. గ్రామాలలో అంటూ వ్యాధులు ప్రబలకుండా చూడాల్సిన బాధ్యత మన పైనే ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అందరికీ విద్య అందరికీ వైద్యం అందరిదీ అనే నినాదంతో ఏర్పడుతున్న ఈ కార్యక్రమంలో మన వంతు పాలుపంచుకొని న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోనే ఘన్పూర్ కు ఒక ప్రాధాన్యత సంతరించుకున్నదని ఇక్కడి నుండి ఎంతోమంది డాక్టర్లు ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రజల మన్ననలు పొందారని వారు గుర్తు చేశారు కిందిస్థాయి అధికారులు డాక్టర్లు శ్రమ కొద్ది పని చేయడం వల్లనే మనం ఈ స్థాయికి చేరామని ఇది మర్చిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పగూడెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య, స్టేషన్ ఘన్పూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస, జిల్లాలోనీ వివిధ పిహెచ్సి లోని మహిళా మెడికల్ ఆఫీసర్స్, డాక్టర్ జనార్ధన్ డాక్టర్ ఇంజమం అలి, డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ రమ్య పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్



**కాటారం, ఆగస్టు 29 మనం న్యూస్ :** కాటారం మండలం లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ ఉపాధ్యాయులు, హెల్పర్స్ తమ డిమాండ్స్ ప్రభుత్వం నెరవేర్చాలని మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వచ్చేనెల 11 నుండి అంగన్వాడి సెంటర్లు మూసివేసి, మండల కేంద్రంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు,హెల్పర్స్ నిరావధిక సమ్మె చేయనున్నట్లు తెలిపారు.

# హసన్పర్తి ప్రభుత్వ పాఠశాలలో క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరూరి





**హసన్పర్తి, ఆగస్టు 29, మనం న్యూస్ :** హసన్పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో మంగళవారం వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ క్రీడలను ప్రారంభించారు. హసన్పర్తి క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడల పోటీలకు ముఖ్య అతిథిగా వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను కనబరుచుకొని మండల, జిల్లా స్థాయిలో గెలపొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో హసన్పర్తి మండలం యొక్క పేరును తీసుకురావాలని తెలిపారు. అనంతరం బాలుర వాలీబాల్ క్రీడలను బాలురతో ప్రారంభించి ఉత్తేజపరిచారు. మండల విద్యాధికారి రామ కిషన్ రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునీత రాజు, జెడ్పిటిసి రేణికుంట్ల సునీత ప్రసాద్, 66 వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, హసన్పర్తి ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరవని కుమార్, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, మనబడి మన బాధ్యత ఇంచార్జ్ దోమ కుమార్, పాఠశాల చైర్మన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ ఎస్ఎంసి చైర్మన్లు దేవేందర్, తెలంగాణ ఉపాధ్యాయ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి ప్రభాకర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు భాషబోయిన బిక్షపతి, వరకోటి వాసుదేవారావు, పిఇటిలు సాంబమూర్తి, రజనీకాంత్, సాంబయ్య, వినోద, శ్రీలత, రఘురాం, లక్ష్మి, హసన్పర్తి మండల ఎస్జిఎఫ్ కార్యదర్శి బిక్షపతి పాల్గొన్నట్లు తెలిపారు .

# 103 కులాలకు 22 సీట్లు 2 కులాలకు 56 సీట్లా

### -బహుజన బిడ్డ నాగూర్ల కే బిఆర్ఎస్ అభ్యర్థి టికెట్ ఇవ్వాలి



**పరకాల, ఆగస్టు 29, మనం న్యూస్ :** పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్లో పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చాలని కోరుతూ వివిధ సంఘాల నాయకులతో సందెల సునీల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2001 నుండి నాగూర్ల వెంకన్నతో తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వాళ్లలో ఒకరిని అని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి వెంట ఎవరు లేరని కుల సంఘాల నాయకులు బహుజనులు ఎస్సీ ఎస్టీ మైనార్టీల లేకుండా ఎలా గెలుస్తారో అని, అన్ని సామాజిక వర్గాల ప్రజలు నాగూర్ల వెంటే ఉన్నారని తెలిపారు. అదేవిధంగా ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ మాట్లాడుతూ నాగూర్ల వెంకన్న అధిష్టానం చెప్పిన ప్రతి పనిని తూచా తప్పకుండా పాటించారని, కెసిఆర్ పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చాలని, మొదటినుండి తెలంగాణ ఉద్యమంలో ఉన్న వ్యక్తి అని, తెలంగాణ రాష్ట్రంలో ఆరే సామాజిక వర్గానికి ఒక సీటు కూడా కేటాయించకపోవడం బాధాకరమని, 103 కులాలు ఉన్న వారికి 22 సీట్లు ఇచ్చి, రెండు కులాలు ఉన్న వారికి 56 సీట్లు ఎలా ఇచ్చారని నిలదీశారు. అనంతరం ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గజ్జి విష్ణు మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్లా ధర్మారెడ్డి అనంతట తాను తప్పుకోవాలని లేనియెడల బహుజనులందరం కలిసి ఎమ్మెల్యే చల్లాను ఓడిస్తామని, ధర్మారెడ్డి 2000 కోట్లు 2000 ఎకరాలు సంపాదించారు తప్ప ఎవరికి న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనుల బతుకులు మారాలంటే బహుజన బిడ్డ నాగూర్ల వెంకన్నకు టికెట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగూర్ల శంకర్రావు, గుండెకారి రంగారావు, హింగే శివాజీ, వంచనగిరి వీరేశం, ఇంగ్లీ శివాజీ, గుర్రం రఘు, బాధరాగాని రాకేష్: బాబుమియా, చిరంజీవి, హేండిగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో ఆరోగ్య మహిళా క్లినిక్ కార్యక్రమం





**వెంకటాపురం నుగూరు, ఆగస్టు 29, మనం న్యూస్ :** వెంకటాపురం మండల కేంద్రంలోని వెంకటాపురం పిహెచ్సీ లో మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారిని భవ్యశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 198 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. వీరిలో 28 మంది నుండి రక్త నమూనాలను సేకరించి ములుగు లోని టీ హబ్ కు పంపించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కొందరు మహిళలకు పలు రకాల ప్రెగ్నెన్సీలకు సంబంధించి, ప్రెగ్నెన్సీ సమయంలో వచ్చే ఫలితాల సమస్యలపై వారికి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్ ను డిఎం అండ్ హెచ్ఓ అప్పయ్య తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. అంతకుముందు మండలంలోని నుగూరు ఆరోగ్య మహిళ క్లినిక్ ను జిల్లా వైద్యాధికారి అప్పయ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ పవన్ కుమార్ తో కలిసి సందర్శించి తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా వచ్చిన వారి రిపోర్టులను, రికార్డులను తనిఖీ చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి డాక్టర్లు జ్యోతి, అస్మిత, నాజ్మీన్ వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్‌లో జాతీయ క్రీడా దినోత్సవ సంబురాలు-2023





**వరంగల్, ఆగస్టు 29, మనం న్యూస్ :** కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్ వరంగల్-కిట్స్ డబ్ల్యు) వారిచే "జాతీయ క్రీడా దినోత్సవం-2023 సందర్భంగా విద్యార్థుల ప్రయోజనం కోసం ప్లేఫీల్డ్స్ కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో "వన్ మైల్ రేస్" నిర్వహించారు అని కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు క్రీడాకారుల మధ్య సోదర భావాన్ని, జాతీయ సమగ్రతను పెంపొందిస్తుందని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ అదనపు డిసిపి సంజీవ్ కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ప్లే ఫీల్డ్స్ లో "వన్ మైల్ రన్నింగ్ రేస్" కార్యక్రమాన్ని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్ పింగిలి రమేష్ రెడ్డి తో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ గవర్నింగ్ బాడీ చైర్మన్, కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కిట్స్ యాజమాన్య సభ్యులు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, కార్యనిర్వాహక ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల బృందం ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ అదనపు డిసిపి పి సంజీవ్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని క్రీడాకారులకు శు భాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు క్రీడా సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. విద్యార్థులు జాతీయ సమగ్రతను పెంపొందించడానికి వివిధ ఆటలు, క్రీడలలో పాల్గొనవలసి ఉంటుంది మ్యాచ్‌లో ఓడిపోతే ఆటగాళ్లు నిరాశ చెందకూడదు భవిష్యత్ పరిణామాల కోసం వారు దానిని స్పోర్టివ్‌గా తీసుకోవాలి ఫలవంతమైన కెరీర్‌లో గొప్ప విజయాన్ని సాధించాలని మీ అందరి ఆటగాళ్లను కోరుకుంటున్నానుఅని తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్ పింగిలి రమేష్ రెడ్డి మాట్లాడుతూ వన్ మైల్ రన్నింగ్ రేస్ ఈవెంట్ లో 180 మంది విద్యార్థులు పాల్గొన్నారని, అనంతరం కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో క్రీడా విజేతలకు బహుమతులు అందజేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్, పీఈ, డాక్టర్ ఎం శ్రీనివాస్‌రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, ఫిసికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ డి ప్రభాకర్ చారి, పీఈ అధ్యాపకులు కె వెంకట స్వామి, పి నాగరాజు, ఎస్ మహేష్, 180 మంది పైగా క్రీడాకారులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

**-ఎస్ఎఫ్ఐ డిమాండ్**



**వెంకటాపురం నుగూరు, ఆగస్ట్ 29, మనం న్యూస్ :** వెంకటాపురం నుగూరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి టిఎల్ రవి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎస్ఎఫ్ఐ కార్యకర్తలతో కలిసి ఆయన తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కు మెమోరండం సమర్పించారు. అనంతరం రవి మాట్లాడుతూ ఇక్కడ కళాశాల లేకపోవడంతో మధ్య తరగతి విద్యార్థులు ఏటూరునాగారం, భద్రాచలం, కొత్తగూడెం, హనుమకొండ ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే వీలు కుదరక చదువులను మధ్యలోనే ఆపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలో జూనియర్ కళాశాల వెంటనే ఏర్పాటు చేయని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బట్టా స్వామి, వెంకటాపురం మండల నాయకులు టేకుల మల్లికార్జున్, గారాపు రాజు, విష్ణు మురళి, రాకేష్ పాల్గొన్నారు.

# ఘనంగా గిడుగు రామమూర్తి, ధ్యాన్ చంద్ జయంతి తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**పరకాల, ఆగస్టు 29, మనం న్యూస్ :** స్థానిక శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం మంగళవారం రోజు అమరధామంలో గిడుగు రామ్మూర్తి, భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి తెలుగు భాష వ్యాప్తి కోసం సమాజానికి చేసిన సేవలను, అలాగే భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ యువకులు హాకీ క్రీడాకారులుగా తీర్చిదిద్ది, హాకీ క్రీడను జాతీయ స్థాయిలో నిలుపుటకోసం చేసిన సేవలను గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రేగురి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు నల్లెల్ల జ్యోతి అనిల్, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, యూత్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సుజయ్ రానా, జయశంకర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల రవి సామ్రాట్, నాయకులు గోవింద్ కుమార్, పసుల శ్రీనివాస్, మడికొండ సాంబయ్య, బొచ్చు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కస్తూరిబాలో తెలుగు భాషా దినోత్సవం



**చెన్నారావుపేట, ఆగస్ట్ 29, మనం న్యూస్ :** మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు దీనిలో భాగంగా గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు నిర్వహించి తెలుగు భాష గొప్పదనాన్ని, వ్యావహారిక భాషోద్యమ తీరును తెలుపుతూ వ్యాసరచన, ఉపన్యాసం, కవితలు, పద్యాలు వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఉపద్యాయునిలు తేజస్విని, సరస్వతి, దేవిక, విపంచి, ఉమ, మౌనిక పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ కడియం శ్రీహరి పై విమర్శలను ఖండిస్తున్నాం

**-టిఆర్ఎస్ పార్టీలో వారి ఇష్టమున్న నాయకులకు టికెట్ ఇస్తారు**

**-మందకృష్ణ మాదిగ జోక్యం ఎందుకు ?**

**-రాజయ్యను నీ పార్టీలో చేర్చుకొని గెలిపించుకో..**

**-జన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు భరత్**



స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 29, మనం న్యూస్ : ఇటీవల స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో ఎస్సీ ఉప కులాల మధ్య జరుగుతున్న ఉద్రిక్తత పరిస్థితులను జన పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తున్నదని వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు భరత్ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రాయి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఉమ్మడి రిజర్వేషన్ ఆధారంగా మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరికి టిఆర్ఎస్ అధిష్టానం టికెట్ ప్రకటించడం జరిగింది ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాదిగ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు మైసా ఉపేందర్ మాదిగ, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టే పద్మయ్య బహటంగా వ్యతిరేకించడం ప్రజాస్వామ్య విరుద్ధం స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ టికెట్ వాళ్ళ అధిష్టానా నిర్ణయం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య వాళ్ళ అధిష్టానం పరిశీలించే విషయంలో వీరి జోక్యం ఏమిటంటే తీవ్రంగా విమర్శలు చేశారు కడియం శ్రీహరి గురించి డాక్టర్ రాజయ్య గురించి మందకృష్ణ మాదిగకు పూర్తి విషయాల అవగాహన ఉంది ఉమ్మడి వరంగల్ జిల్లాలో కడియం శ్రీహరి ఎస్సీ రిజర్వేషన్లు ఉపకులస్తుడైన సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది మంత్రి పదవులు చేపట్టారు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి స్థాయిని మించి కూడా చేశారు ఇటువంటి నాయకునికి టికెట్ వస్తే కొంతమంది తెలిసి తెలియక వ్యతిరేకించడం దీనిని మేం పూర్తిగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు.

వర్గీకరణ ఉద్యమము ఎందుకు రెండుగా చీలిపోయిందో చెప్పాల్సిన బాధ్యత మందకృష్ణ మాదిగ పై ఉన్నదని మేము కోరుతున్నాము ఉద్యమాన్ని అన్యాయంగా చీల్చిన వారికి ప్రజలు గుణపాఠం చెప్పవలసిన అవసరం ఉందని మేము భావిస్తున్నాను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య వ్యవహార శైలి లైంగిక వేధింపులు దళిత బంధు డబ్బుల విషయం నామినేటెడ్ పదవులలో తనను నమ్ముకున్న కార్యకర్తల దగ్గర డబ్బులు తీసుకోని లాంటి చర్యలకు పాల్పడం వలన టికెట్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నిరాకరించాడు ఇలాంటి లోటుపాట్లు ఉండడం వల్లనే ఘన్పూర్ నియోజకవర్గానికి చెందిన శాసనమండలి సభ్యులు మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి పేరు ప్రకటించారు మాదిగ. మాదిగ ఉపకులాల మధ్య చిచ్చుపెట్టే దానికి ప్రయత్నం చేస్తున్న మీరు ఇటువంటి ప్రకటనలు మానుకోవాలని కలిసి ఉండే ప్రయత్నం చేయాలని హితువు పలికారు గత తొమ్మిది సంవత్సరాల కాలంలో డబుల్ బెడ్ రూమ్ మూడెకరాల భూమి ఎన్నికల ముందు ఇచ్చిన దళిత బంధువు నిజమైన నిరుపేదలకు అందే విధంగా కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో 70 వేల ఓట్లు ఉన్నాయని చెబుతున్న మీరు ఒకవేళ రాజయ్య పక్షాన ఉంటే ఎందుకు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎన్నికల బరిలో దిగటం లేదంటూ అన్నారు

నిజంగానే స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలు ఆయనను కావాలని కోరుకుంటే మీరే స్వయంగా మీ పార్టీలో చేర్చుకొని ఎన్నికల రంగంలో దింపాలన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, ఆర్ఎస్‌పి, వైయస్సార్సీపి కాకుండా ఇతర పార్టీలలో కూడా దళిత నాయకులు ఉన్నారు వారందరూ రాజయ్య నాయకత్వాన్ని కోరుకోవడం లేదని ఇది గుర్తుంచుకోవాలని వారన్నారు. డాక్టర్ తాటికొండ రాజయ్య, కడియం శ్రీహరి టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారిని వారి అధిష్టానం రాష్ట్ర అధ్యక్షులు కేసీఆర్ నిర్ణయం ప్రకారమే కడియం శ్రీహరికి టికెట్ వచ్చిన విషయాన్ని మనం గుర్తుంచుకోవాలని అందులో మనం జోక్యం చేసుకోరాదని అన్నారు. ఈ సమావేశంలో తంగళ్ళపల్లి భాస్కర్, సింగపురం శ్రీను, నక్క ప్రవీణ్, బొడ్డు సునీల్, వెల్దండి సుధాకర్, బొడ్డు భగత్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యేను సమ్మెకు మద్దతు కోరిన రెండవ ఏఎన్ఎంలు

**-బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క ఉద్యోగి బలి**

**-మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**



**పరకాల, ఆగస్టు 29, మనం న్యూస్** : రాష్ట్రములో వైద్య ఆరోగ్య శాఖ చాలా కీలకమైనదని అలాంటి శాఖ ఉద్యోగులు 14 రోజులుగా సమ్మె చేస్తుంటే, ప్రభుత్వం మొద్దు నిద్రపోవడం శోచనీయం అని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. మంగళవారం రోజు పరకాల నియోజకవర్గంలోని రెండవ ఏఎన్ఎం లు సెప్టెంబర్ రెండో తారీఖున జరిగే సమ్మెకు మద్దతు ఇవ్వాలని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి నివాసంలో కలిసి మెమోరడం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యశాఖ చాలా కీలకమైందని అందులో పని చేసే వారందరికీ న్యాయం చేయాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి ఒక్క ఉద్యోగిని మోసం చేస్తున్న కెసిఆర్ అని అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేసిన రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి ఒక్క ఉద్యోగి రోడ్డు ఎక్కి తమ హక్కులకై ఉద్యమాలు చేసుకునే పరిస్థితి దాపురించిందని ఇలాంటి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఎందుకు పట్టించుకోవట్లేదని ఆయనకు కూడా సరైన అధికారం లేకపోవడమే ఇలాంటి పరిస్థితి ఉందని, తెలంగాణ రాష్ట్రంలో ఒక ముఖ్యమంత్రి కే సర్వాధికారుల నుండి మంత్రులు నామాత్రంగా ఉన్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం తెలంగాణ గద్దెనెక్కి ప్రతి ఒక్క ఉద్యోగికి న్యాయం చేస్తుందని ప్రతి ఒక్కరు బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కాలని కోరుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎం లు సునీత, రజిత, భాగ్యలక్ష్మి, కరుణ, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

# మెట్ల బావిని పరిశీలించిన మేయర్, కలెక్టర్, బల్దియా కమిషనర్





**వరంగల్, ఆగస్టు 29, మనం న్యూస్** : బల్దియా పరిధి 34 వ డివిజన్ శివనగర్ లోగల చారిత్రక నేపథ్యం గల మెట్ల బావి ని ఆధునీకరణ నిమిత్తం మంగళవారం వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమార స్వామి, ఎస్ఈ కృష్ణ రావు, ది రెయిన్ వాటర్ ప్రాజెక్ట్ వ్యవస్థాపకురాలు కల్పన రమేష్, ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేష్, కన్సల్టెంట్ ఆర్కిటెక్ వాత్సల్య, ఈఈ శ్రీనివాస్, డిఈ రవి కిరణ్, తహశీల్దార్ నాగేశ్వర్ రావు, ఏఈ హాబీబ్ తదితరులు పాల్గొన్నారు.





# కాంట్రాక్టు ఉద్యోగ పద్ధతిని రద్దుచేసి రెగ్యులరైజ్ చేయాలి



**హనుమకొంగ, ఆగస్టు 29, మనం న్యూస్** : సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న ఆందోళనలకు హనుమకొండ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు మాట్లాడుతూ విద్యాశాఖ సమగ్ర శిక్షలో ఒప్పంద పద్ధతిలో జిల్లా కార్యాలయాల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న 21000 లకు పైగా ఉన్న ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు, యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని 2018 ఎన్నికల మేనిఫెస్టోలో కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం అందరినీ రెగ్యులరైజ్ చేయాలి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తానన్న హామీని కూడా వెంటనే అమలు చేయాలి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నారని, వారి సర్వీసును పరిగణలోకి తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలి, 15 ఏళ్లుగా పనిచేస్తున్నా అన్ని అర్హతలు ఉన్నా నేటి వరకు ఉద్యోగ బాధ్యతలు రెగ్యులరైజ్ చేయకపోవడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు, కేసీఆర్ కాంట్రాక్టు పద్ధతినే తెలంగాణ రాష్ట్రంలో లేకుండా చేస్తానని చెప్పిన హామీని మరిచి ఈరోజు కాంట్రాక్టు ఉద్యోగులను రోడ్డు పాలు చేసారు వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి బేసిక్ పే స్కేల్ ను అమలు చేయాలి ఆరు నెలల ప్రసూతి సెలవులను అమలు చేయాలి చనిపోయిన కుటుంబాలకు పది లక్షల ఎక్స్గ్రేశాను అమలు చేయాలని శనిగరపు రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంజుల మనీ, జిల్లా కోశాధికారి పసుపునాటి నితీష్, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ ఎండి మినాజ్, అధ్యక్షుడు బొట్ల నితిన్, పరకాల నియోజకవర్గం ఇంచార్జ్ పసుల వినయ్, అంబేద్కర్ వందలాదిమంది సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు

# విద్యార్థులకు కుర్చీలు పలకలు అందజేసిన ఎస్ఐ



**కాటారం, ఆగస్టు 29, మనం న్యూస్ :** కాటారం మండల కేంద్రానికి చెందిన కొట్టే సతీష్ సుకన్య దంపతుల కూతురు శాన్వి తృష్ణ పుట్టినరోజు సందర్భంగా, గారేపల్లి లో గల నాలుగు అంగన్వాడి కేంద్రాలలో 50 మంది చిన్నారులకు ఎస్ఐ అభినవ్ చేతుల మీదుగా కుర్చీలు, పలకలు మంగళవారం అందజేశారు. అనంతరం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ జవాన్ మనోహర్, వార్డు సభ్యుడు కొట్టే శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐ కళాశాలను సందర్శించిన ఎంపీపీ సమ్మయ్య



**కాటారం, ఆగస్టు 29, మనం న్యూస్ :** కాటారం ఐటిఐ కళాశాలను మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య మంగళవారం సందర్శించారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను గురించి ప్రిన్సిపాల్ ను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కనీస వసతులు లేకపోవడం గమనించారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి, నిధుల మంజూరయ్యేలా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. కాటారం మండల పరిషత్ నుంచి 5 లక్షల నిధులను కేటాయించి త్వరితగతిన మరమ్మత్తులు చేపడతామని హామీ ఇచ్చారు. ఐటిఐ కళాశాల ప్రధాన సమస్యల పరిష్కారానికి 50 లక్షల నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# రాఖీ పండుగ సందర్భంగా ఇంటింటికి రాఖీ లు, స్వీట్లు



**వరంగల్ మట్టెవాడ, ఆగస్టు 29, మనం న్యూస్ :** 28 వ డివిజన్ యావత్ ప్రజానీకానికి రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్న ఆదేశానుసారం 28 వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఇంటింటికీ రాఖీలు, స్వీట్లు పంపిణీ చేయనున్నారు. ఈ తరుణంలో ప్రతి ఇంట అన్నా చెల్లెళ్ళ అనుబంధాలు, అక్కాతమ్ముళ్ల అనురాగాలు ఎల్లవేళలా విరబూయాలని కోరుకుంటూ, హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు కార్పొరేటర్ గందే కల్పన నవీన్.

# స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం





**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 29, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం మంగళవారం జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రవీంద్ర ఉత్తమ కుమార్ దావే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి వచ్చిన అనేకమంది కార్యకర్తలకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేయుచున్నానని, గట్టిగా ఒక ముచ్చట నేను మీకు చెప్పదలుచుకున్నాను తెలంగాణ రాష్ట్ర పరిస్థితి బాగాలేదు దేశంలో రాష్ట్రంలో ఏం జరుగుతా ఉందో మీరు చూస్తా ఉన్నారు చంద్రశేఖర రావు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదు తెలంగాణని ఇచ్చిన తల్లికి ద్రోహం చేశారు కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప ఇప్పుడు జరిగింది ఏమీ లేదంటూ ఆయన తీవ్రంగా విమర్శలు చేశారు. మహిళలకు రక్షణ లేదు యువతకు ఉద్యోగాలు లేవు ఆర్టీసీ కార్మికులు ఉద్యోగస్తులకు భద్రత లేదు ఏ గ్రామంలో చూసినా నిరుపేద కుటుంబాలు కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తున్నాయి ప్రభుత్వ పథకాలు టిఆర్ఎస్ నాయకులకే తప్ప ఇతరులకు ఇచ్చిన పాపాన పోలేదు కమిషన్ల ఏజెంట్లుగా ఎమ్మెల్యేలు మంత్రులు మారారు ఇక చంద్రశేఖర రావు కుటుంబ పాలన కొనసాగిస్తున్నారు కుటుంబ పాలను అంతమొందించాలంటే రానున్న ఎన్నికలలో తప్పకుండా పార్లమెంటుకు శాసనసభకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి పంపాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు మీ దగ్గరకు మళ్ళీ వస్తా ఐక్యంగా ఉండండి అందరూ కలిసి పని చేయండి కాంగ్రెస్కు ఓటు వేయండి రాహుల్ గాంధీ సోనియా గాంధీ నాయకత్వాన్ని బలపరచండి దేశ సుస్థిరతను కాపాడండి అంటూ ఆయన హిందీలో ప్రసంగం చేయగా మాజీ ఎంపీ రాజయ్య తెలుగులో అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు శోభారాణి మాట్లాడుతూ ఈ సమావేశం కాంగ్రెస్ పార్టీని గెలిపించడం కోసమా ఓడించడం కోసం పెట్టుకున్నామా మనం ఎందుకోసం ఈ మీటింగ్ పెడుతున్నాము కార్యకర్తలు నాయకులు టికెట్లు ఎంతోమంది అడుగుతూ ఉంటారు కానీ ఇచ్చేది ఒక్కరికే అది నాయకత్వం చూసుకుంటుంది మీరు కేవలం కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సైనికుల పనిచేయాలి ఈ నియోజకవర్గంలో రాక్షసుడులా ఒక నియంతల నిలబడ్డాడు ఆయన ఓడించకపోతే రానున్న రోజులో కాంగ్రెస్ కార్యకర్తలకు భవిష్యత్తు ఉండదు. 500 రూపాయలకే సిలిండర్ 2 లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంటుందని 4000 రూపాయలు పింఛన్ సౌకర్యం ఉంటుంది రైతుబంధును పెంచుతాము రాష్ట్రానికి మంచి రోజులు రానున్నాయని కోరుకుంటూ తప్పకుండా గ్రూపులు లేకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాంబయ్య మాట్లాడుతూ ఉండగా పెద్ద ఎత్తున ఇందిరా జై కాంగ్రెస్ జై అంటూ నినాదాలు చేయడంతో తొటి సాంబయ్య వర్గం కూడా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కొద్దిసేపు కాంగ్రెస్ సభలో గందరగోల పరిస్థితులు ఏర్పడ్డాయి మైకందుకొని నినాదాలు వద్దు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేద్దామంటూ కొండ మురళీధర్ రావు శోభారాణి కొమ్మూరి ప్రతాపరెడ్డి అనడంతో కొంత సద్దుమణిగింది.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింగపురం ఇందిరా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు 115 నియోజకవర్గాలలో అభ్యర్థులను ప్రకటించాడు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని ప్రకటించకుండా ఉప కులాలకు చెందిన వ్యక్తులను ప్రకటించాడని ఆమె అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా ఉండి విద్యాశాఖ మంత్రిగా పనిచేసే కనీసం డిగ్రీ కళాశాల తేలేదని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య చేసింది ఏమీ లేదని ఒక్కొక్క దళిత బందులో మూడు లక్షల రూపాయలు దండుకున్నాడని వారికి దళిత బంధు ఇప్పటివరకు ఇవ్వలేదని ఆమె అన్నారు. అనేక సంవత్సరాలుగా రిజర్వేషన్ కోసం పోరాటాలు చేసిన వ్యక్తులకు కాకుండా ఇలాంటి వ్యక్తులకు టిక్కెట్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆమె కేసీఆర్ ను ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చేసిన ఘనత రాహుల్ గాంధీ సోనియా గాంధీకి దక్కిన దాన్ని తప్పకుండా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఇచ్చిన హామీలను తప్పకుండా తీరుస్తుందని ఆమె అన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు మాట్లాడుతూ ఘన్పూర్ లో టికెట్ ఎవరికైనా రానీయండి వెన్నుపోటు పొడవకుండా టిఆర్ఎస్ కు అమ్ముడుపోకుండా మీ వెనకాల కొండ మురళి ఉంటాడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి తప్పకుండా అవుతాడు ఈ రాష్ట్ర ప్రజల తల రాతలు మారుతుందని ఆయన అన్నారు.

మాజీ పార్లమెంటు సభ్యులు సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయం వచ్చింది సమయము ఆసన్నమైంది పందులు పడతాయి పందులను తరిమి కొట్టాల్సిన బాధ్యతఆపవలసిన బాధ్యత మనపై ఉంది మరోసారి బిజెపి వస్తే రాజ్యాంగం రద్దు అవుతుంది ప్రజాస్వామ్యం కూని అవుతుంది అని ఆయన తెలిపారు

వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ ఎన్నికల సమయం వచ్చింది కాంగ్రెస్ ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు కంకణం కట్టుకోవాలని కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇండ్లు ఆరోగ్యశ్రీ అనేక పథకాలను ప్రవేశపెట్టిన కాంగ్రెస్కు తప్పకుండా ప్రజలు ఓట్లేస్తారని నీ మాటలు వినడానికి ఎవరూ ముందుకు రావడం లేదని ఆమె అన్నారు బూతు వరకు తీసుకువెళ్లి ఓట్లు ఏం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త ఉందని ఆమె అన్నారు.

నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కడియం శ్రీహరి నియోజకవర్గంలో ఒక అహంకారి ఆయనను తప్పకుండా నియోజకవర్గ ప్రజలు ఓడిస్తారు కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారు కార్యకర్తలు జాగ్రత్తగా ఉండి ఓటర్ లిస్ట్ లో పేర్లు ఉన్నాయా లేవా చూసుకోవాల్సిన బాధ్యత నాయకులది కార్యకర్తల పైన ఉందని ఆయన అన్నారు

జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ గతంలో నియోజకవర్గానికి తాటికొండ రాజయ్య మోసం చేశాడు టిఆర్ఎస్ పార్టీ ఆయనకు మోసం చేసింది ఏది ఏమైనా ఒక మాదిగ బిడ్డకు అన్యాయం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఆయాములోనే అంతా అభివృద్ధి జరిగింది ఎవరు ఇక్కడ ఏమి చేయలేదు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాల్సిన ప్రజలు మా నమ్మకంతో ఉన్నారు ఈసారి ఎన్నికలలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, సింగపురం ఇందిరా, ఎర్రబెల్లి స్వర్ణ, సాంబయ్య, అమృతారావు, చేపూరి వినోద్, డాక్టర్ కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, జగదీష్ రెడ్డి, దిలీప్ రెడ్డి, రియాజ్, వరలక్ష్మి, దూదిపాల నరేందర్ రెడ్డి, సమ్మయ్య, శివరాజ్ యాదవ్, రాజేందర్, సద్దాం, కోరుకొప్పుల మహేందర్, చిరంజీవి తపాటు ఏడు మండలాలకు చెందిన కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక



**చెన్నారావుపేట, ఆగస్ట్ 29, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం బోజెరువు గ్రామం కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ లో పలు కుటుంబాలు చేరిక కండువా కప్పి ఆహ్వానించిన పెద్ది. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు నియోజకవర్గంలోని ఎంతోమంది ఆకర్షితులై గులాబీ గూటికి చేరడం జరుగుతుంది కేసిఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు అని ఈ నమ్మకంతోనే నేడు చెన్నారావుపేట మండలం బొజెరువు గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన మిరాల నర్సయ్య, మాడికే రమేష్, రుద్రారపు రాకేశ్, గుల్లపల్లి రాజు, నాంపెల్లి పాపయ్య, నర్సయ్య, కావటి గట్టయ్య, గోరట్ల కోమల, ఎండి హాబీబ్, మాడికే కుమారస్వామి, సాయిలు తోపాటు పలువురు కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, క్లస్టర్ భాద్యులు, మాజీ ఎంపిపి, జెడ్పిటిసి, పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే నరేందర్ కు కృతజ్ఞతలు

**-కార్పొరేటర్ గందె కల్పన నవీన్**



**వరంగల్ మట్టెవాడ, ఆగస్టు 29, మనం న్యూస్ :** వరంగల్ 28 వ డివిజన్ పరిధిలోని పది మందికి వెనుకబడిన కులాలకు చెందిన వారికి ఆర్థికంగా చేయూత నిచ్చిన బిసి బంధు లోన్ మంజూరు చేసిన కేసీఆర్ కి, ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కి కార్పొరేటర్ గందె కల్పన నవీన్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మా పరిధిలోని ప్రజానీకం సదా బిఆర్ఎస్ పార్టీకి ఋణపడి ఉంటామని తెలిపారు.

## తల్వార్ తిప్పితే ఇక జైలుకే

**-వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్**

**వరంగల్, ఆగస్టు 29, మనం న్యూస్ :** బహిరంగంగా తల్వార్ (కత్తి) ను ప్రదర్శించడంతో పాటు ఎలాంటి ప్రదర్శనలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. ఇటీవల కాలం వరంగల్ కమిషనరేట్ పరిధిలో తల్వార్లు, కత్తుల సంస్కృతి పెరిగిపోవడంతో పాటు, కొంత మంది వ్యక్తులు తల్వార్లు, కత్తులతో యదేచ్ఛగా తిరుగుతూ ఫోటోలకు ఫోజులు ఇస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుండంపై వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇకపై ఎవరైన వ్యక్తులు పుట్టిన రోజుల వేడుకల సందర్భంగాని లేదా ఇతర కార్యక్రమాల సమయాల్లో తల్వార్లను బహిరంగంగా ఎత్తిచూపడం, వాటిని తిప్పుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడంతో పాటు పుట్టినరోజు వేడుకల సందర్భంగా తల్వార్లు లేదా కత్తులతో కేకులను కట్ చేస్తున్నట్లుగా దిగిన ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియా పోస్టులు చేయడంతో పాటు తల్వార్లు పట్టుకొని వున్న ఫోజులతో దిగిన ఫోటోలతో కూడిన ప్లెక్సీలను కూడళ్ళల్లో ఏర్పాటు చేయడం లాంటి చర్యలకు పాల్పడితే వారిపై భారతీయ శిక్షాస్మృతి ఆయుధాల చట్టం క్రింద కేసులు నమోదు చేసి జైలుకు తరలించడం జరుగుతుందని. అన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం అంటే వరంగల్ తూర్పు నియోజకవర్గమే





**-ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**వరంగల్, ఆగస్టు 29, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 23 వ డివిజన్ లో 3 కోట్ల 95 లక్షల 50 వేల రూపాయల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కేసీఆర్ నాయకత్వన నియోజకవర్గంలో మారుములన ఉన్న ప్రాంతాలను సైతం గొప్పగా మార్చామని ఎమ్మెల్యే అన్నారు. కేసీఆర్ నాయకత్వన అభివృద్ధి సంక్షేమం సమపాలనగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో 23 వ డివిజన్ లోని అన్ని వాడలని అద్భుతంగా వెలుగులు విరజిమ్మే విదంగా మారుస్తున్నామన్నారు. కొత్తవాడ పక్కనే 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 1250 కోట్లతో నిర్మాణం జరుగుతున్నదని దాని ద్వారాన్ని తూర్పు దిక్కున ఏర్పాటు చేసిన తరువాత కొత్తవాడ దశ దిశ మారిపోతుందని అతి త్వరలో హాస్పిటల్ ను సైతం ప్రారంభించి వైద్య సేవలు అందిస్తారన్నారు
విద్య వైద్యంలో ముందున్నామని నియోజకవర్గంలో పేదల మధ్య కలెక్టరేట్, నూతన బస్ స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తో పాటు ప్రతి సందులో సిసి రోడ్లు వేసి గొప్పగా మారుస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అన్ని రకాల పాలన సముదాయం, వైద్యం విద్య నియోజకవర్గ నలుదిక్కుల ఏర్పాటు చేసి నియోజకవర్గాన్ని అద్భుతంగా మారుస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. 23 వ డివిజన్ లో అందరూ ఒక్కతాటిపైకి వచ్చి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, తనని ఆశీర్వదించడానికి ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. డివిజన్ లో బిఆర్ఎస్ లోకి వలసలున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. 23 వ డివిజన్ నుండి ఈసారి అత్యధిక మెజారిటీ రావడం ఖాయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం రాజ్ కిషోర్, డివిజన్ అధ్యక్షులు బొల్లు సతీష్, బిఆర్ఎస్ నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ యెలుగం రవిరాజ్, బెతి ఆశోక్, వేల్పుల సునీల్ యాదవ్, బాషకార్ల హరికృష్ణ, ఇల్లందుల పద్మ, అనసూయ, మోగిలి, వినయ్, నరేష్, మురళి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు హాజరయ్యారు.

# విద్య వైద్యం ఉపాధి భద్రత నా టాగ్ లైన్




**- నేను ఎమ్మెల్యే గా గెలవడం కాదు మిమ్మల్ని అభివృద్ధిలో గెలిపిస్తే నాకు ఆత్మ సంతృప్తి.**
**- 293 మందికి నేడు బిసి బంధు అందిస్తున్నాం**
**- ముఖ్యమంత్రి ఆశీస్సులతో మరోమారు గెలుపు డంఖా మోగిస్తం**
**-ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**వరంగల్, ఆగస్టు 29, మనం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సర్కారు ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా కులవృత్తులపై ఆధారపడిన వారిని ఆదుకునే దృఢ సంకల్పంతో బిసి బంధు ద్వారా లక్ష రూపాయల ఆర్థికసాయం అందిస్తున్న సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిసి కులవృత్తుల లబ్ధిదారులకు రాజశ్రీ గార్డెన్స్ లో లక్ష రూపాయల ఆర్థికసాయం చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం కళ్యాణాలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఒక వ్యవస్థలో ఒక అంశాన్ని ముందుకు తీసుకొని పోవడానికి ఒక కఠోర శ్రమ ఉంటది అందుకే మన ముఖ్యమంత్రి కేసీఆర్ మనం బాగుండాలని తెలంగాణ బిడ్డలు గొప్పగా బతకాలని గొప్ప ఆలోచన చేసి అన్ని విధాలుగా అన్ని వర్గాలను ఆదుకుంటున్నారు అందరికి రెస్ట్ ఉంటది పొలిటీషియన్స్ కి రెస్ట్ ఉండదు

ప్రజలను ఎట్లా మంచిగా బతకాలి, ఎట్లా ప్రజలు ఎదగడానికి వారికి తోడ్పాటు అందించాలనే దృఢ సంకల్పంతో నాయకులుగా మేము పని చేస్తున్నాం, స్వాతంత్ర్య వచ్చి 77 ఏండ్లు అయ్యింది నాటి నుండి నేటి వరకు వరంగల్ తూర్పు అభివృద్ధికి నోచుకోలేదు.

కేసీఆర్ తెలంగాణ కోసం కొట్లాడితే సబ్బండ వర్గాలు మద్దతు తెలిపి ఆమరణ నిరాహారదీక్ష చేసి చావు నోట్లోకి వెళ్లి తెలంగాణ సాదించుకున్నాం, చెప్పులు కొట్టుకునే వారి నుండి పెద్ద పెద్ద ఉద్యోగుల వరకు తెలంగాణ కోసం మద్దతు పలికి తెలంగాణ సాదించుకున్నాం, తెలంగాణ రాకముందు ఉన్న నాయకులు ఆంధ్ర పెత్తందారుల కింద బానిసలుగా ఉండి తెలంగాణ అభివృద్ధికి అడ్డు పడ్డారు కానీ నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది 24 గంటల కరెంట్, నీళ్లు, రైతు బంధు, రైతు బీమా, ఎరువుల సబ్సిడీ, ఫ్రీ కరెంట్, గిట్టుబాటు ధర, రుణ మాఫీ ఇలా చెప్పుకుంటే ప్రతి ఇంట్లో సంక్షేమం ప్రతి మోమున సంతోషాన్ని చూస్తున్నాం, గత పాలకులు తెలంగాణకు ఎం చెయ్యలే ఇక్కడున్న తూర్పు నియోజకవర్గాన్ని పాలించిన వాళ్ళు అభివృద్ధిని కుంటు పడేసారు తెలంగాణ రాకముందు చెప్పులు లైన్ లో పెట్టి ఎరువులు తీసుకొని పోయేది, తెలంగాణ పచ్చగా ఉంది అంటే కేసీఆర్ వల్లనే. వరంగల్ తూర్పు తెలంగాణ రాకముందు దుర్భర పరిస్థితి ఉండే కానీ నేడు ఎలా ఉంది అనేది కళ్ళముందు కనపడుతుంది ఎండాకాలం వస్తే నీళ్లకోసం ధర్నా, పట్టాల కోసం ధర్నా చేసేది నేడు ఆ ధర్నాలు రాస్తారోకోలు బంద్ అయ్యినయ్ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వన అందరూ సల్లగా బతుకుతున్నారు పేద బిడ్డకు నాకు రెండు సార్లు పట్టణ అధ్యక్షులు, కార్పొరేటర్, మేయర్, ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి మరోసారి నేడు ఎమ్మెల్యే అభ్యర్థికి ముఖ్యమంత్రి ఆశిరబడించారు రెండు సంవత్సరాలు కరోనాల పోయింది నేడు నాయకులమని చెప్పుకునే కొందరు కరోనా టైం లో ఒక్కడు మొఖాలు చూపించలే ఒకరు కోళ్ల ఫారాల్లో ఉంటే మరొకరు ఫామ్ హౌస్ లో పన్నరు నేను ప్రజల్లో ఉండి 25 వేల మందికి రేషన్ కిట్టు అర్ధరాత్రి అపరాత్రి హాస్పిటల్లో బెడ్, రేమిడిసివర్ అందించాం ఇంట్లో వాళ్ళు ఎమ్మెల్యే కావాలని ఆశ పడితే కావలనుకొని వారు కొందరు కానీ అట్లా అనుకుంటే ఎమ్మెల్యే అయిపోతారా ఇంట్లో కొడుకుగా, బిడ్డగా, తమ్ముడిగా ఉంటేనే నాయకుడు అవుతాడు. మావోడు మా బిడ్డ అని నన్నపునేని నరేందర్ కు ఈ ప్రాంత ప్రజలు మరక పెట్టిర్రు, తూర్పు నియోజకవర్గం ఒక్క రోజులో అభివృద్ధి కాదు మనసు పెట్టి పని చేసి నేడు అభివృద్ధి దిశగా సాగుతున్నాం గతంలో అజంజాయి మిల్స్ గతపాలకులు అమ్ముకున్నారు, తోళ్ల పరిశ్రమ పోతుంటే చోద్యం చూసారు మన ఉపాది పోగొట్టారు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో సంగెం లో మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి మూడు కంపెనీలు ఏర్పాటు చేశారు మనకు ఉపాది కల్పన చేస్తున్నారు మేము చేసిన అభివృద్ధి ప్రజలకు బస్సులు పెట్టి తిప్పి చూపిస్తాం నియోజకవర్గంలో 7 గురుకులాలు ఏర్పాటు చేసాము ఒక్కో విద్యార్థికి లక్ష 20 వేల రూపాయలు వెచ్చించి నాణ్యమైన విద్య అందిస్తున్నాం

మేము అన్ని విధాలుగా బాగుపడాలి అంటే కలెక్టరేట్ వరంగల్ తూర్పులో కావాలి అని ముఖ్యమంత్రి ని కోరి కలెక్టరేట్ తీసుకొని వచ్చాం. కలెక్టరేట్ తీసుకొని రాగానే దాని చుట్టూ 30 వేలు ఉన్న గజం స్థలం నేడు లక్ష పైన ఉంది అంటే అది ముఖ్యమంత్రి వల్ల మేము చేసిన అభివృద్ధి వల్ల పేదల మధ్య కలెక్టరేట్ ఏర్పాటు చేసాము ఆ పేదల ఆస్తి విలువ నేడు పెంచాం మనకు మంచి వైద్యం అందించాలని 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 1250 కోట్లు నిర్మిస్తున్నాం, పేదలకు అందుబాటులో ఉండాలని బస్తి దవాఖానాలు ఏర్పాటు చేసాము నాలా పేద కుటుంబంలో ఉన్నవాళ్లు ఎదుర్కొనే ఇబ్బందులు ఎవరు ఎదురోకోకూడదు అని పని చేస్తున్న, 100 కోట్లతో కూరగాయల, పండ్ల మార్కెట్ నిర్మిస్తున్నాం అందులో వెయ్యి మందికి ఉపాధి కల్పించాం, గతపాలకులు పోలీస్ స్టేషన్ ల పంచాయతీ తప్ప ఇంకేం చేయలే. మన ప్రాంతాన్ని మనం అభివృద్ధి కోసం మన విలువైన ఓటును ఉపయోగించుకోవాలి, పోచంమైదాన్ 1965 లో రోడ్లు పోస్తే ఇప్పటి వరకు ఎవ్వరు పట్టించుకోలే కానీ 2018 కేసీఆర్ నాయకత్వన నేను ఎమ్మెల్యే అయ్యాక ఆ రోడ్లను గొప్పగా మార్చాము. గల్లీ గల్లిన రోడ్లు పోశాము గేటు ఇవతలి ప్రాంతాన్ని ఎవరు పట్టించుకోలే, 27 కోట్లతో గేటు ఇవతల రోడ్లు అన్ని బాగు చేస్తున్నాం వచ్చే ఏడాది కంపెనీలు తెచ్చి ఉపాది కల్పిస్తా నేను మాట అంటే మాటే తలాతాకట్టు పెట్టి అయిన కంపెనీలు తెస్తాం, విలేఖరులకు స్వంతింటి కల నిజం చేయబోతున్నాం, 40 లక్షల విలువైన ఇండ్లు అందిస్తున్నాం, అన్ని వదులుకొని రాజకీయాలకు వచ్చింది ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసమే, నాకు ఎనకా ముందు అన్ని మిరే. వేల కొద్దీ ముఖ్యమంత్రి సహాయనిది, కళ్యాణాలక్ష్మి, షాదిముబారక్, 293 బిసి బందు చెక్కులు పంపిణీ చేస్తున్నాంమరో విడత మూడు వందల మందికి అందిస్తాం, బిసి బంధు నిరంతర ప్రక్రియ మీరు తీరాన్ని ముద్దాడే వరకు మీకు తోడుగా ఉంటా. గృహలక్ష్మీ, డబల్ బెడ్ రూమ్, అన్ని పథకాలను ప్రజలకు చేరవేస్తాం ఆదుకుంటాం, దళారులు ఎవ్వరు లేకుండా ప్రజలకు నేరుగా అందిస్తానన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలు బాగు పడాలి అని చూసే ప్రభుత్వం, యాదవులకు గొర్లు, ముదిరాజు లకు చేపలు అన్ని వర్గాలను అన్ని విధాలా అడుకుంటున్నది కేసీఆర్. రేవంత్ రెడ్డి అమెరికాలో మాట్లాడుతూ మూడు గంటల కరెంట్ చాలు అన్నాడు మూడు గంటల కరెంట్ ఎట్లా సరిపోతది మనం రైతులను కాపాడుకుంటే వాళ్లకు కడుపు మంట,ప్రజలను జాగృతం చేసి తూర్పున విజయడంకా మోగించబోతున్నాం, మీ జీవితాలు బాగుండాలంటే చారిత్రక నిర్ణయం తీసుకొని నన్ను బారి మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు.